అప్పుల భారం తాళలేక నాటుతుపాకితో కాల్చుకొని వ్యాపారి మృతి

విశాలాంధ్ర - సంబేపల్లి : అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం నారాయణ రెడ్డి పల్లె పంచాయతీ జగనన్న కాలనీ సమీపంలో నాటుతుపాకీతో కాల్చుకొని జరిపిటి రాజగోపాల్ (47) అనే వ్యక్తి మృతి చెందాడు. బంధువులు, పోలీసుల వివరాల మేరకు... చిన్నమండెం మండలం బోనమల కనకంటి వారిపల్లెకు చెందిన రాజగోపాల్ గత కొంతకాలంగా నారాయణ రెడ్డిపల్లె పంచాయతీలోని జగనన్న కాలనీలో సమీపంలో ఇటుకల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నాటుతుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటుకుల వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులు బాధ తాళలేక, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపానికి గురి అయి తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు కుటుంభీకులు తెలిపారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 07, ఆగష్టు - 2024 | 8 పేజీలు

పదవులు కోసం ఉత్కంఠ.! తెలుగు తమ్ముళ్లలో చిగురిస్తున్న ఆశలు.!!

రేపు టిడిపి పొలిట్ బ్యూరో భేటీ..నామినేటెడ్ పదవులపై చర్చ

ముఖ్యమైన పదవులపై నేతల కన్ను..నేతల చుట్టూ ప్రదక్షిణలు

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 8వ తేదీన నామినేటెడ్ పదవులపై అమరావతి మంగళగిరిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా నామినేటెడ్ పదవులు పంపకం, పార్టీ సంస్థాగత వ్యవహారాలు, సభ్యత్వ నమోదు తదితర అంశాలపై సీనియర్ నేతలతో చర్చించనున్నారు. అలాగే విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. కూటమి పార్టీలలో ముఖ్యంగా టీడీపీ, జనసేన నేతలలో నామినేటెడ్ పదవుల కోసం పోటీ మొదలైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కోసం కష్టకాలంలో అహర్నిశలు శ్రమించిన నేతలను గుర్తించి త్వరలో నామినేటెడ్ పదవులు ఇస్తామని ప్రకటించడంతో తెలుగు తమ్ముళ్లలో ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు వైసీపీ అరాచకాలు ఎదుర్కొని ఎక్కువ కేసులు నమోదు అయిన వారికి కూడా నామినేటెడ్ పదవుల పంపిణీలో ప్రాధాన్యత ఇస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారు. దీంతో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారు నామినేటెడ్ పదవుల కోసం స్థానిక శాసనసభ్యులను ఆశ్రయిస్తున్నారు. కష్టకాలంలో పార్టీని



నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను అందలం ఎక్కించాలనే యోచనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారు. నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలు రాజీనామాలు చేయగా, మిగిలి ఉన్న వారిని ఆ పదవుల నుంచి ప్రభుత్వం తొలగించింది. నామినేటెడ్ పదవుల విషయంలో అచితూచి అడుగులు వేయాలని సీఎం చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. గతంలో లాగా సిఫార్సులకు ప్రాధాన్యత లేకుండా కష్ట కాలంలో పార్టీకి ఏ మేరకు సేవలు అందించారో పరిశీలించి పదవులను కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. నామినేటెడ్ పదవుల నియామకాల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పెద్దపీట వేయాలని అదినేత నిర్ణయించడంతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నామినేటెడ్ పదవుల నియామకానికి సంబంధించి వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన అనంతరమే నియమించాలని టిడిపి అధిష్టానం భావిస్తోంది.టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవుల కోసం తన మనసులో మాటను స్థానిక శాసన

2

కమిషనర్ లేక కుంటుపడుతున్న పాలన..?

విశాలాంధ్ర- కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో కమిషనర్ లేక పాలన కుంటుపడుతోంది. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ గత నెల 23 న బదిలీపై వెళ్లారు. ఆ స్తానంలో కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అడిషనల్ కమిషనర్ కె రాజేష్ చంద్రం కు బాధ్యతలు అప్పగించారు. తాజాగా కమిషనర్ గా తేజ్ భారత్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆయన ఇప్పటికీ బాధ్యతలు చేపట్టలేదు. అయితే ప్రస్తుతం ప్రజా సమస్యలు కమిషనర్ లాగిన్ లో ఉండడం వల్ల ప్రజల తీర్చడనంలో జాప్యం జరుగుతోంది. వేకన్ లాండ్ టాక్స్ అప్లై చేసుకున్న 15 రోజులు లోపు ప్రజలకు అందించవలసి ఉంటుంది. అయితే కమిషనర్ లాగిన్ లేకపోవడంతో నెలన్నర కావస్తున్నా నమోదు చేసుకున్న వారికి అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. అలాగే టి టి పి ఆర్. ఇంటి పన్నులు, పేరు మార్పు వరకు అప్లై చేసుకున్న ప్రజలకు ఇప్పటికీ అందకపోవడంతో ప్రజలు నిరాశతో ఉన్నారు. ట్రేడ్ లైసెన్సులు వాహనాల రిపేర్లు. అత్యవసర పనులు నిలబడిపోయి నట్టేనని ప్రజలు అనుకుంటున్నారు. బిల్లులు కొంతవరకైనా ఇస్తారని ఆశతో ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లకు నిరాశే ఎదురైందని పలువురు కాంట్రాక్టర్లు అనుకుంటున్నారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్లానింగ్ ఇంటి నిర్మాణం కొరకు అప్లై చేసుకున్న వారికి సకాలంలో అప్రూవల్ కాకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పరిపాలన ఇలానే కొనసాగితే ప్రస్తుతం కడప నగరపాలక సంస్థ నడుపుతున్న పెట్రోల్ పంప్ కూడా నిలిచిపోయే ప్రమాదంఉంది. వెంటనే శాశ్వత కమిషనర్ బాధ్యతలు స్వీకరించేలా చూడాలి లేదా ప్రస్తుత కమిషనర్‌కు ఎఫ్ఏసీ ఇచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చేయూత దక్కితేనే చేనేతకు ఉనికి - నేతన్నల బతుకు దుర్భరం

- నేడే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

విశాలాంధ్ర-రాయచోటి : చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా చేనేత మగ్గాలను మరమగ్గాలు (పవర్ లూమ్స్) మింగేశాయి. వాటిని ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. కాళ్లు చేతులు ఆడిస్తూ బట్టలు నేసే నేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. అనేక కులవృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురొడ్డీ నిలిచి వస్త్రాన్ని అందించి ప్రపంచానికి నాగరికత నేర్పిన నేతన్నల జీవితం కష్టాలు కన్నీళ్ళ కలబోతగా మిగిలింది. వ్యవసాయం తర్వాత రెండో స్థానం ఆక్రమించిన వస్త్రోత్పత్తి రంగంలో ఆధునికత సంతరించుకుంది. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు ఇది వేదిక అవుతుంది. చేనేత మగ్గంపై అగ్గిపెట్టెలో ఇమిడే చీరలు నేసి ప్రపంచానికి చేనేత కళ వైభవాన్ని చాటి చెప్పిన నేతన్నలు. ప్రస్తుతం చేనేత రంగం ఆటుపోట్ల మధ్య ఉంది.

1905 ఆగస్టు 7న విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశ వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు సంత్ కబీర్ అవార్డులను అందిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, రాయచోటి, పుంగనూరు, పీలేరు, కోడూరు నియోజకవర్గాలలో నేతన్నలు చేనేత మగ్గాల పై పనిచేస్తున్నారు. నేతన్నలకు గుత్తాధిపత్యం ఎదురవుతుంది. నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే పరిశ్రమ బందీ అయింది. ఈ గుత్తాధిపత్యం కారణంగా కార్మికులకు మెరుగైన ఉపాధి కరువైంది. ప్రభుత్వమే నూలు డిపోలు ఏర్పాటు చేసి వస్త్ర ఉత్పత్తికి అవసరమైన నూలు అందిస్తే ఆ సాములకు కార్మికులకు కాస్త మెరుగైన ఉపాధి లభిస్తుంది. కార్మికుల భీమా కల్పించడం పొదుపు పథకం అమలు చేయడం హెల్త్ కార్డులు ఇవ్వడం, కార్మికుల భార్యలకు గార్మెంట్ రంగంలో ఉపాధి కల్పించడం వారి పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించాల్సి ఉంది. అద్దె ఇంట్లో ఉండే వారికి ఇల్లు, పేదలకు అంత్యోదయ కార్డులు, శ్రమించే కార్మికులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది వస్త్ర పరిశ్రమలో శ్రమించే

2

నాలుగు సార్లు గెలిచి ఏమి చేశారు - వైసిపిని నిలదీసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ అభివృద్ధి గురించి కథలు చెప్పే నాయకులు నాలుగు సార్లు గెలిచి ఏమి ఒరగపెట్టారని కూటమి యువ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ వైసిపి ప్రజాప్రతినిధులను నిలదీశారు.మంగళవారం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలో జాతీయ రహదారికి పక్కన ఉన్న జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో తాతంశెట్టి నాగేంద్ర అద్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వైసిపిపై విమర్శనాస్త్రాలు సంధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మాదిరి మాది కోతల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్నారు. కోడూరు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు.జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభివృద్ధి గురించి మాట్లాడే ముందు

2

తెలుగు తమ్ముళ్లలో చిగురిస్తున్న ఆశలు.!!

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుని వద్ద వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక 'ఎన్నికలలో పార్టీ విజయం కోసం చేసిన కృషిని వివరిస్తూ కష్టానికి గుర్తింపుగా నామినేటెడ్ పదవి ఇప్పించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన పార్టీలను నమ్ముకున్న ఎందరో ఆశావాహులు. నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు.

నాలుగు సార్లు గెలిచి ఏమి చేశారు - వైసిపిని నిలదీసిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి మంజూరైన నిధుల లెక్కలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. 1600 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో ప్రజలకు వివరించాలన్నారు. రెడ్డివారిపల్లి బ్రిడ్జికి 16 కోట్ల రూపాయలు అంటూ తప్పుడు లెక్కలు ఊదరగొట్టేవాళ్ళు 11 కోట్ల 50 లక్షల జీఎస్టీ తో కలిపి అని తెలుసుకోవాలన్నారు. కనీసం చేసిన పనికి రెండు కోట్ల రూపాయల బిల్లు కూడా చేయించుకోలేని అసమర్ధ పాలన కొరముట్లదని తీవ్రంగా విమర్శించారు. వీరి కమిషన్ల దెబ్బకు రైల్వే అండర్ బ్రిడ్జి కాంట్రాక్టర్ పరారయ్యాడన్నారు. ఇలాంటి పచ్చి అబద్ధాలు గ్రహించిన ప్రజలు వైసిపి పార్టీని చిత్తు చిత్తుగా ఓడించినా ఇంకా వారిలో మార్పు రాకపోవడం దారుణం అన్నారు. ఈ సమావేశంలో సర్పంచి కారుమంచి సంయుక్త, జోగినేని మణి, వరకూటి నాగరాజ,ఆలం రమేష్, పసుపులేటి రమణ, రాగిపాటి విజయ్, ఆలం వెంకటయ్య, రవి, ప్రేమ్ పాల్గొన్నారు.

నేతన్నల బతుకు దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. ఇప్పుడు పుండు ఒక్కచోట ఉంటే మందు మరోచోట రాస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. కార్మికులకు మేలు చేసేలా ఇప్పటికే ప్రభుత్వం కొంత చొరవ చూపింది. కానీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు ఉండాలి వస్త్రోత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలి. స్థానికంగా నూలు డిపోలు ఏర్పాటు చేసి నేరుగా నూలు అందించాలి కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. ప్రస్తుతం నేత కార్మికులు తయారుచేసిన ఉత్పత్తుల్లో 20 శాతం మేరకే ఇక్కడ విక్రయాలు జరుగుతున్నాయి. దాంతో వారి వద్ద నిల్వలు పేరుకు పోతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా కార్మికుల నుంచి ఉత్పత్తులను తీసుకుంటున్నాయి. పైగా సేకరించిన వస్త్రాలకు వెంటనే బిల్లులు చెల్లించడం లేదు. చేనేత సంస్థల ఆధ్వర్యంలోని దుకాణాల్లోనూ అమ్మకాలు తగ్గాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త ఉత్పత్తులు చేపట్టడానికి కార్మికుల అప్పులు చేయాల్సి వస్తుంది. అధిక శారీరక శ్రమ కారణంగా కార్మికుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఎక్కువమంది క్యాన్సర్‌కు తదితర వ్యాధులు బారిన పడుతున్నారు. చేనేత సాంప్రదాయ వృత్తి కళారూపంగా కలకాలం నిలవాలి దానికి కేంద్ర రాష్ట్రాలు విశాల దృక్పథంతో బృహత్తర చర్యలు చేపట్టాలి. కార్మికులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందే అవకాశాలతో పాటు సామూహిక ఉత్పత్తి కోసం అన్ని జిల్లాల్లోనూ మెగా చేనేత పార్కులను నెలకొల్పాలి. మండలాల వారిగా చేనేత సమూహాలు ఏర్పాటు చేసి వారికి మగ్గాలు, ముడి సరుకు అందించాలి కనీస వేతనాలు కల్పించాలి. వృత్తిపరమైన సౌలభ్యం కోసం మగ్గాలను నవీకరించడంతో పాటు యంత్రాలను సమకూర్చాల్సిన అవసరం ఉంది. జిల్లా రాష్ట్ర స్థాయిలో దుకాణాలు ఏర్పాటు చేయాలి, ఈ కామర్స్ ఆన్లైన్ వేదిక ద్వారా విక్రయాలను ప్రోత్సహించాలి, ఆధునిక వస్త్రాల రూపకల్పనలో నేతన్నలకు శిక్షణ ఇప్పించడం తప్పనిసరి రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జౌళికి పెద్దపీట వేస్తూ చేనేతను విస్మరిస్తున్నాయి. దుకాణదారులు మరవస్త్రాలను చేనేతగా చూపుతో వినియోగదారులు మోసగిస్తున్నారు. ప్రభుత్వాలు సైతం జౌళిలిని చేనేతగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తుండడం విచారకరం.

సమస్యల పరిష్కారంలో భాధ్యతగా పని చేయాలి - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజల సమస్యలు పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోరారు. ఎంపిడిఓ కెవి సుబ్రమణ్యం అద్వర్యంలో మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా అబివృద్దిలో మార్పు తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. మండల ప్రగతికి సమిష్టిగా పని చేద్దామన్నారు. అదికారులు గ్రామాలలో పర్యటించి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీఠ వేయాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి సదుపాయం, డ్రైనేజీ, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అదికారుల నిర్లక్ష్యం తగదన్నారు. మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ అబివృద్ది పనుల కోసం గతంలోనే నిదులు కేటాయించామన్నారు. అబివృద్దిలో అదికారులదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. అర్హులైన వారికి అందరికీ న్యాయం చేయాలని కోరారు. సర్పం చులు, ఎంపిటిసిలు మాట్లాడుతూ అబివృద్ది లో, సమస్యల పరిష్కారంలో సంబంధిత

అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. అయా శాఖల పరిధిలో జరుగుతున్న, జరగబోయే అబివృద్ది పనుల గురించి ప్రభుత్వ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కెవి సుబ్రమణ్యం, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,డిఎల్ డిఓ నరసింహమూర్తి,ఆర్ డబ్ల్యూఎస్ డిఇఇ ఎం మహెశ్వర, పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎన్ఫోర్స్మెంట్ డిటి ఇంఛార్జి తహశీల్దార్ రెడ్డి ప్రసాద్,ఇఓ పిఆర్డి సిహెచ్ నాగార్జున రావు,ఎఓ కామేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయ స్టాప్ అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్షించిన సీఎం,ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయం 5వ భవనంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌లు నిర్వహించిన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజులు హాజరయ్యారు. ఈ సందర్బంగా సీఎం, ఉపముఖ్యమంత్రిలు వేర్వేరుగా జిల్లాలోని పలు అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో వారితో పాటు ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, సిసిఎల్ఏ జి.జయలక్మి, పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నదియాదేవి

విశాలాంధ్ర-వీరబల్లి : రాజం పేట సబ్ కలెక్టర్ నదియాదేవి వీరబల్లి మండల పర్యటనకు వచ్చారు. పర్యటనలో భాగంగా ముందుగా తహసీల్దార్ ఆఫీ సులో ఫైళ్లు, భద్రపరచిన గాడిని పరిశీలించి అస్త వ్యస్తంగా ఉన్న ఫైళ్లను చూసి కిందిస్థాయి సిబ్బందిని మందలించారు. రాష్టంలో జరుగుతున్న ఫైళ్ల దహనం చూస్తూనే ఉన్నామని కనుక మనం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది హాజరు ను రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం సీతంపేట దగ్గర పెట్రోల్ బంకు స్థలాన్ని పరిశీలించారు.

ఫారెస్ట్ కార్యాలయాన్ని సందర్శించిన డీఎఫ్ఓ

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని మంగళవారం కడప సోషల్ ఫారెస్ట్ డివిజనల్ డిఎఫ్ఓ నాగార్జున్ రెడ్డి సందర్శించారు. ఫారెస్ట్ కార్యాలయం పచ్చని చెట్లతో రంగురంగులతో ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ఆయన కొనియాడారు. పచ్చని చెట్లను పెంచడం వలన చల్లని గాలితో పాటు ఆరోగ్యానికి కూడా ఇస్తుందన్నారు. కొండూరు ప్రాంతంలో నర్సరీని పరిశీలించేందుకు వెళ్తుండగా ఇక్కడ ఆపడం జరిగిందని కార్యాలయం సందర్శించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం కారు ఢీ వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారిలో రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనం, కారు డీ కొనడంతో ద్విచక్ర వాహనదారుడికి గాయాలు ఆయయి,దింతో 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోనివెళ్లారు. పోలీసుల వివరాల మెరకు రాయచోటికి చెందిన రెడ్డిశేఖర్ నాయుడు సుండుపల్లె లోని గాండ్లపల్లె సమీపంలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కొడుకును చూసేందుకు ఆదివారం వస్తుండడంతో రచంవాండ్లపల్లె సమీపంలో ప్రమాదం జరిగింది అన్నారు, ఆసుపత్రి నుండి అందిన సమాచారం మేరకు మంగళవారం సుండుపల్లె ఎస్ ఐ ఎస్ కే యం హుసేన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్‌సీఎం ఎయిడెడ్ పోస్టులలో అర్హులైన వారికి న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప : ఆర్‌సిఎం ఎయిడెడ్ పోస్టులలో అర్హులైన వారికి న్యాయం చేయాలని కడప జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి, ఎడి మునీర్‌కు ఆర్‌సిఎం అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఆర్‌సిఎం ఎయిడెడ్ స్కూల్‌లో అన్ ఎయిడెడ్ టీచర్‌గా పనిచేస్తూ అన్ని రకాల అర్హతలు కలిగిన మాకు న్యాయం చేయాలని అర్హతలు లేని వారు మాకు జరగకుండా అడ్డుకుంటున్నారని దీనిపై అధికారులు విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేయాలని అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయులు డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ చేసి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు టేకురుపేట నరసాపురం కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీ టేకురు పేటలో ఆశలకు ఏఎన్ఎంలకు విధి నిర్వహణ మీద దిశ నిర్దేశం చేసినారు. పిహెచ్సిలోని అన్ని రికార్డులను పరిశీలించినారు. ల్యాబ్,ఫార్మసీ కాన్పుల గదిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చినారు. అలాగే తల్లి పాల వారోత్స వాలలో భాగంగా మాట్లాడుతూ తల్లి జన్మనిచ్చిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని ముర్రుపాలు బిడ్డలకు అమృతం లాంటివని సంజీవినితో సమానమని, ప్రతి తల్లి కనీసం ఆరు నెలలు బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. అలాగే బిడ్డ ఎదుగుదలకు బాగా ఉపయోగ పడుతాయని తల్లి బిడ్డ అనుబంధం బాగా ఉంటుంది అని చెప్పారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని మీకు ఇచ్చిన టార్గెట్స్ 100% పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా గణాంకాధికారి రమేష్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి, డాక్టర్ కరిష్మా, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను పరిష్కరించాలి

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వ సంక్షేమ గ్రహాలలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ , బిసి ,మైనారిటీ, గురుకుల, కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాల హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి మెస్, కాస్మోటిక్ బిల్లుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని,శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించాలి. నిత్యవసర సరుకులకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను 2500 కి పెంచాలి. ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్, కుక్, వాచ్మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.హాస్టల్స్ లో ప్రతివారం మెడికల్ క్యాంపులో నిర్వహించాలి. ఈ విధంగా వివిధ డిమాండ్లతో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద హాస్టల్ విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేసి డిప్యూటీ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నందకిషోర్, పవన్ తేజ్, రాంప్రసాద్, దినేష్ కార్తీక్, శ్రీహరి, భరత్, సంతోష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలే బిడ్డకు శ్రేయస్కరం

తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉద్ఘాటన

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం-3 లోనే నరసన్న పల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఐసిడియస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను చేపట్టడం జరిగిందని అంగన్వాడి సూపర్వైజర్లు శారద, ప్రత్యూష పేర్కొన్నారు. అందులో భాగంగానే తల్లిపాల వారోత్సవాలు నరసన్న పల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి జన్మనిచ్చిన కొద్దిసేపటికి బిడ్డకు ముర్రుపాలు తాపించాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా భావించాలని బిడ్డ కూడా ముర్రుపాలతో శ్రేయస్కరంగా ఉంటుందని ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరిగా తాపించాలని బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటాడని కొంతమంది బిడ్డలకు పక్క తల్లులు పాలు తాపిస్తారని తన తల్లిపాలు బిడ్డకు పోషక పదార్థాలు ఉంటాయన్నారు. తల్లులు కూడా మంచి ఆహారంగా గుడ్డు పాలు ఆకుకూరలు తదితరాలు తీసుకోవాలన్నారు. బాలింతలు కూడా మంచి ఆహారం తీసుకున్నప్పుడే పిల్లలు హెల్తీగా ఉంటారని గర్భవతులు పోషకాహారం తీసుకున్నప్పుడు బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భం ధరించిన ప్రతి మహిళ మంచి పోషకాహారం తీసుకోవాలని హాస్పిటల్లో వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో వారి యొక్క పేర్లు నమోదు చేసుకోవాలని బాలింతలకు గర్భవతులకు పలు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, సచివాలయం మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు రాజకీయాలకు స్వస్తి పలకాలి

తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి డిమాండ్

విశాలాంధ్ర -రాజంపేట: వైకాపా నేతల అవినీతి అక్రమాలు బయట పడతాయనే ఉద్దేశంతోనే మునిసిపల్ కమిషనర్ చేత వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన తెలుగుదేశం నాయకులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు పెట్టించారని తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. వైకాపా అసమర్ధ పాలన వలన వాళ్ళ యొక్క అరాచకాలను కప్పిపుచ్చుకోవడానికి అనేక రకాలుగా వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక చట్ట ప్రకారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించకు కూడదని చట్టం ఉన్నప్పటికీ వైకాపా నాయకులు అరాచకత్వంతో పోలీసులచే భయపెట్టి,ఉద్యోగస్తులను పక్కనపెట్టి వాళ్లకి సంబంధించిన వాళ్లకి ఉద్యోగంలో పెట్టుకున్నారన్నారు.ఆన్లైన్ వెబ్ సైట్ ఉద్యోగుల పేర్లు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికైనా మమ్మల్ని ఉద్యోగం లోకి తీసుకోండినని ఉద్యోగులు కోరితే, బాధితుల తరఫున తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితులతో కలిసి కమిషనర్ దగ్గరికి వెళ్ళగా బాధితులు కడుపు మంటతోనే కమిషనర్ గారిని చుట్టుముట్టి ప్రశ్నించారన్నారు. అదేవిధంగా కమిషనర్ అనారోగ్య పరిస్థితుల కారణంగా పోలీసులను పిలవగా పోలీసు సమక్షంలోనే సంప్రదింపులు జరిగాయని,పై స్థాయి అధికారులు ఆదేశిస్తే తిరిగి విధుల్లోకి తీసుకుంటానని కమిషనర్ గారే తెలియజేశారు అన్నారు. జరిగిన ఉదంతం పై వైకాపా నాయకులు కులం రంగు పులిమి, వైకాపా రాజకీయ పప్పం గడుపుతుందన్నారు. బాధితుల తరపున ప్రశ్నించామే తప్ప, తెలుగుదేశం పార్టీ తరపున ప్రశ్నించలేదన్నారు.బాధితుల్లో కూడా ఎక్కువ మంది ఎస్సీలే ఉన్నారన్నారు. ఉద్యోగాల నుంచి తొలగించిన ఎస్సీలకు మద్దతుగా అప్పుడేందుకు పోరాటం చేయలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిన్నటి సంఘటనలో ఉద్యోగాలు కోల్పోయిన వారిలో ఎస్సీలు కూడా ఉన్నారని, వారు కూడా మున్సిపల్ కమిషనర్ను ప్రశ్నించి న్యాయం చేయాలని కోరారన్నారు.ఈ విషయాలు తెలియని వైకాపా నాయకులు చేసిన కుల రాజకీయం బెడిసి కొట్టిందన్నారు.వైకాపా నాయకులు చేసిన తప్పిదాల వల్లే వివాదాలు తలెత్తుతున్నాయని,ఇప్పటికైనా పద్ధతిగా నడుచుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఎటువంటి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీతోనే ఎస్సీ ఎస్టీలకు గుర్తింపు, అనవసరమైన రాద్ధాంతం చేయొద్దని,జాగ్రత్తగా ఉండాలని వైకాపా నేతలకు తెలియజేశారు. అకుంఠిత దీక్షతో ప్రజా పరిపాలన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడిపరిపాలన సాగిస్తుంటే,ఇటు అభివృద్ధిని అటు సంక్షేమాన్ని రెండు కాళ్లపై నడిపిస్తూ,ప్రజారంగకంగా పరిపాలన సాగిస్తుంటే ఓర్వలేకే తెలుగుదేశం పార్టీపై కులం మూసుకులో బురద చల్లుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, రాజంపేట క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య,పార్టీ లీగల్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలే శ్రేష్టం

విశాలాంధ్ర-రామాపురం : బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూప ర్వైజర్ హుస్సేన్ అమ్మ అన్నా రు. మండలంలోని గువ్వల చెరువు క్లస్టర్ పరిధిలోని కసి రెడ్డిగారిపల్లి పంచాయతీ సూర్య నారాయణపురంలో మంగళవారం అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ బిడ్డకు పుట్టిన మొదట గంటలోనే తల్లిపాలు బిడ్డకు పట్టడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. బిడ్డకు తల్లులు ఏ విధంగా పాలు పట్టాలి అనే విషయంపై గర్భవతులకు బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. శిశువు తల్లిపాలు పట్టడం వల్ల ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధిస్తుందని శిశు మరణాలు తగ్గుతాయన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ ఏడో తేదీ మొదటి వారంలోపు ప్రతి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. తల్లులు పుట్టిన బిడ్డ పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచరజ్యోతి సరస్వతి మరో కొంతమంది అంగన్వాడి టీచర్లు. గర్భవతులు. బాలింతలు. పాల్గొన్నారు.

నేడు జాతీయ చేనేత దినోత్సవాన అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పై అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ ఉంటుందని, జిల్లా చేనేత, వస్త్ర శాఖ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 7వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కలెక్టరేట్ వెనుక గల జిల్లా చేనేత మరియు వస్త్ర శాఖ అధికారి కార్యాలయం నుంచి జండా ఊపి ప్రారంభిస్తారని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది మరియు 200 మంది పైగా చేనేత కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ఆగష్టు 7, 1905న ప్రారంభించబడిన స్వదేశీ ఉద్యమం, దేశీయ పరిశ్రమలను మరియు ముఖ్యంగా చేనేత కార్మికులను ప్రోత్సహించింది. ఈ నేపథ్యం లోనే చేనేత రంగం ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి, చేనేత మీద ఆధారపడి జీవిస్తున్న ఎంతోమంది చేనేత కార్మికుల సేవలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.

తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటిది

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు శివారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తల్లి పాలు మించిన ఔషధం లేదని, తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటిదని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు శివారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు శివా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యవంతమైన తెలివితేటలు మేధాశక్తి పెరగాలంటే ప్రధాన మైనది ప్రతి బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. మా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తు లో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తామంతా ప్రయత్నం చేస్తామన్నారు. దాతల సహకారంతో ఉత్తమమైన అక్రమాలను ఎంచుకొని ఆ దిశగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. పిల్లలకు తల్లిపాలే ముద్దు అని బుడ్డి పాలు వద్దు అని జోన్ చైర్మన్ షేక్ మహమ్మద్ అన్నారు. స్వచ్ఛమైన తల్లిపాలను తాగనివ్వకుండా పిల్లలకు బుడ్డి పాలను తాపిస్తుండడం వలన ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నట్లు ఉన్నట్లు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగం మొరపెట్టుకుంటున్నట్లు తెలిపారు. బిడ్డలకు తల్లి పాల ప్రాముఖ్యతను సమాజంలో మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాలను తాగే బిడ్డ అన్నిరకాలుగా ఆరోగ్యం ఆరోగ్యం వంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కొ-ఆర్డినేటర్ హరనాథ్ రెడ్డి, జోన్ చైర్మన్, ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, కార్యదర్శి ఇందాద్, అహమ్మద్, నారాయణ రెడ్డి, వినోద్ కుమార్ నాయక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పక్కాగృహాల నిర్మాణంలో లక్ష్యాలను అధిగమించాలని అధికారులను కడప డివిజన్ అభివృద్ధి అధికారి వెంకటసుబ్బయ్య ఆదేశించారు. మంగళవారం ఒంటిమిట్ట ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో మండలంలో పక్కా గృహాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్ణయించుకోవాలన్నారు. ఒంటిమిట్ట మండలంలో 828 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో 525 పూర్తి చేసి 63శాతం సాధించారన్నారు. మిగిలిన 266 పక్కా గృహాలను వంద రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, హౌసింగ్ ఏఈ చెన్నయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాం - నల్లంశెట్టి నాగార్జున

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నందుకు సంతోషంగా ఉందని జమ్మలమడుగు జనసేన పార్టీ కో - ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో జమ్మలమడుగు నుండి మొత్తం 1242 సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. జనసేన క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంలో భావించి తాను సొంతంగా 600 పైగా సభ్యత్వాలను నమోదు చేశానన్నారు. జనసైనికులు, వీర మహిళలు సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున పిలుపు

విశాలాంధ్ర-రాయచోటి : అనంతపురం జిల్లా విద్యా నగర్ సంపలత కమ్యూనిటీ హాల్‌లో ఈనెల 10వ తేదీ జరిగే మున్సిపల్ ఉద్యోగుల ప్రాంతీయ సమావేశం జయప్రదం చేయాలని మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లికార్జున కోరారు. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మోహన్ రావు అధ్యక్షతన జరుగుతుందన్నారు. రాయలసీమ మున్సిపల్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సుకు కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుంచి అన్ని మున్సిపాలిటీల మినిస్ట్రీరియల్ సిబ్బంది, పరిపాలనా కార్యదర్శులు తప్పక హాజరు కావాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పురపాలక శాఖ అనంతపురం ప్రాంతీయ సంచాలకులు పివివిఎస: మూర్తితో పాటు, ఇతర అధికారులు హాజరగుతున్నట్లు తెలిపారు. కావున రాయలసీమలోని అన్ని మున్సిపాలిటీల మినిస్ట్రీరియల్ సిబ్బందితో పాటు సచివాలయ పరిపాలనా కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి- ఏఐఎస్ఎఫ్

కోటి రెడ్డి కూడలి నుండీ కలెక్టరేట్ వరకు ఏఐఎస్ఎఫ్ ర్యాలీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించాలని విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేసి కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్, గుజ్జుల వలరాజు, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలు సమస్యలు సమస్యల వలయంలో ఉన్నాయని , ఇంకా సొంత భవనాలు లేక అద్దె భవనాల్లోన నడుస్తున్నాయని వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉన్న అలాంటి వసతిగృహాల్లోనే విద్యార్థులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వార్డెన్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఒకే వార్డెన్ రెండు మూడు హాస్టళ్లకు ఇన్చార్జీలు ఉండడం వల్ల తమ పూర్తిస్థాయి బాధ్యతలు నిర్వర్తించలేక ఒక పక్కన ప్రభుత్వం మెస్ చార్జీలు సకాలంలో అందించకపోవడం వల్ల వార్డెన్లు అంతర్గతంగా విద్యార్థులకు సరైన మెనూ అమలు చేయలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా గడిచిన ఏడు సంవత్సరాలుగా ఏపీపీఎస్సీ ద్వారా వార్డెన్ పోస్టులు భర్తీ లేక వంటమనిషి, కామాటి, వాచ్మెన్ పోస్టు భర్తీ కావాల్సిన అవసరం ఉందని బిసి సంక్షేమ శాఖలో 23 ఖాళీ వార్డెన్ పోస్టు ఈ జిల్లాలో ఉన్నాయని తక్షణం వాటిని భర్తీ చేయాలని భర్తీ చేయడం ద్వారానే వసతి గృహాల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఇంకా ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లకు 5'6'నెలల మిస్ బకాయిలు రావాల్సిందని ప్రభుత్వం వాటిని దృష్టిపెట్టాలని విద్యార్థులకు అందించే ట్రంకు పెట్ట ప్లేట్లు గ్లాసు దుప్పట్లు కాస్మోటిక్ ఛార్జీలు ఇంకా అందలేదని, నెలకు ఒకసారి ఈ హాస్టల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నుండి రక్షించాలన్నారు. ఈరోజు ప్రీమెట్రిక్ పోస్ట్ పెట్రిక్ విద్యార్థులకు రూ.1400 , 1600 ప్రభుత్వం చెల్లిస్తున్నది అయితే రోజుకు రూ.45 ఏ విద్యార్థి కడుపు నిండుతుందో, ప్రభుత్వం చిత్త శుద్ధిగా దృష్టి సాగించాలని ఆమెరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, కస్తూర్బా, జ్యోతిరావు పూలే, అంబేద్కర్, మోడల్ స్కూల్స్, పాఠశాలల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్ గుజ్జుల వలరాజు నగర అధ్యక్షుడు అరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు తేజ చంద్ర, నాయకులు అకిరానంద్, పీటర్ టోని, అఖిల్, రాజేషు, అశోకు, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పశుగణన నిర్వహించాలి :గుణశేఖర్ పిళ్లై

విశాలాంధ్ర -రాజంపేట: ఐదేళ్ల తర్వాత పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పసుపు గణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వారి పరిధిలో పక్కాగా నిర్వహించి లెక్కలు తేల్చాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్ పిలై , ఉపసంచాలకులు విజయభాస్కర్ లు తెలిపారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయ సభవనంలో రాజంపేట, రైల్వే కోడూరు నియోజవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన పశువైద్యాధికారులు, ఏన్యూమరైటర్లకు పశుగణనపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పశుగణనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుణశేఖర్ పిలై మాట్లాడుతూ సచివాలయాల్లోని పశుసంవర్ధక సహాయకులు కూడా ఈ సర్వేలో పాల్గొని పశుగణ చేపట్టాలని తెలిపారు. అఖిల భారత పశుగణన పక్కగా నిర్వహించేందుకు ఘన కులపు శిక్షణ కూడా ఇస్తున్నామని తెలిపారు వివరాలన్నీ ఆన్లైన్లో నిక్షిప్తం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ రాజంపేట సహాయ సంచాలకులు ప్రతాప్,రైల్వే కోడూరు సహాయ సంచాలకులు సురేష్ రాజు లతోపాటు ఏడు మండలాలకు చెందిన పశువైద్య శాఖ అధికారులు, ఎన్యు మేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదురుగా జాతీయ రహదారిలో ద్విచాక్రవహనంలో పొత్తుకూరుపల్లెకు చెందిన రమేష్ అక్కడున్న డివైడర్‌ను అధిక వేగంతో ఢీకొనడంతో స్పృహ కోల్పోయ్యాడు. అదే సమయంలో కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తించుకొని నివాసానికి వెళుతూ ప్రమాద సంఘటనను జేసి ఆదర్శ్ రాజేంద్రన్ గమనించారు. వెంటనే తన వాహనం ఆపి ప్రమాద సంఘటన వివరాలతో పాటు గాయపడిన వ్యక్తి వివరాలు సేకరించి వారి బందువులకు అయన స్వయంగా చరవాణీ ద్వారా సమాచారం అందజేశారు. అదే సందర్భంలో అంబులెన్స్ సంఘటన స్థలానికి ఆలస్యంగా రావడం గ్రహించిన జేసి తన సొంత వాహనంలోనే ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. వెంటనే వారి సిబ్బంది జేసి వాహనంలో రమేష్‌ను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు రమేష్‌కు వైద్య సేవలందించి కాలు విరిగినట్లు నిర్ధారించారు. ప్రమాద సంఘటనను గమనించి రమేష్‌ను సకాలంలో తన సొంత వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందేలా మానవత్వం చాటుకున్న జేసి ఆదర్శ్ రాజేంద్రన్‌కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు జాయింట్ కలెక్టర్ మానవత్వం పట్ల పలువురు చర్చించుకున్నారు. హర్షించి అభినందనలు తెలియజేశారు.

రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేత : నగర పంచాయతీ కమిషనర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఈనెల 09, 10న పట్టణంలోని ప్రజలకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. దొమ్మర నంద్యాల వద్ద ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం, ట్రీట్ మెంట్ ప్లాంట్ రిపేరు చేస్తున్నామన్నారు. ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు, అమ్మవారి శాల వీధి, అంబ భవాని వీధి, మచ్చర్ల వీధి, చాకలి వీధి, కమ్మరి వీధి, మార్వాడి వీధి, గడ్డ వీధి, డొంక వీధి, దుత్తలూరు నగర్, రోటరీ నగర్, సొసైటీ కాలనీ, నేతాజీ నగర్, ఎత్తవు వారి కాలనీ, బ్యాంకు కాలనీ, దిగువ పట్నం కాలనీ, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, రామిరెడ్డి పల్లె రోడ్డు, పెద్దపసుపల మోటు, టీచర్స్ కాలనీ అని తెలిపారు.

అన్నా క్యాంటీన్ మరమ్మత్తులకు రూ.6.30లక్షలు

ఎమ్మెల్యే 'ఆది' ఆదేశాలతో చురుగ్గా పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పేదలకు కడుపునిండా భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబందించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. అన్ని వసతులతో ముస్తాబు చేస్తున్నారు. ఇందులో భాగంగా సిబ్బంది బల్లలను సిద్దం చేస్తున్నారు. ఎర్రగుంట్లలోని అన్నా క్యాంటీన్ మరమ్మత్తులకు రూ.6.30లక్షలు వెచ్చిస్తున్నారు. పట్టణంలోని మటన్ మార్కెట్ సమీపంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంత్రి హోదాలో ప్రస్తుత ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ చొరవతో అన్నా క్యాంటీన్ నిర్మాణం జరిగింది. తాజాగా ఎమ్మెల్యే ఆది ఆదేశాలతో ఈ నెల 15న అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమవుతోంది. రూ.5లకే భోజనం చేసేవాళ్లు క్యూలో ఉండేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పనులను మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, ఏఈ సురేష్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. పనులకు సంబంధించి అవసరమైతే మరికొంత మొత్తాన్ని కూడా వెచ్చించనున్నట్లు సమాచారం.

వైవియు విసీని కలిసిన పిచ్చయ్య చౌదరి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డిని ఉమ్మడి ఏపీ ఇంటర్మీడియట్ విద్యా మండలి విశ్రాంత సంయుక్త కార్యదర్శి అలపర్తి పిచ్చయ్య చౌదరి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తన రచన అయినా పర్యాటకం పుస్తకాన్ని వీసీకి అందజేశారు. ఈ సందర్భంగా తన రచనల గురించి వివరించారు. విశ్వవిద్యాలయాభివృద్ధి, విద్యార్థులకు ప్రయోజన కరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. వైవియు విసిని కలిసిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ జగన్మోహన్ రెడ్డియోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆదికవి నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ బి.జగన్మోహన్ రెడ్డి నూతన ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన విసిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన ఆచార్యులు పి పద్మ, ఐటీ సెల్ సంచాలకులు తుమ్మలకుంట శివ, కెమిస్ట్రీ ఆచార్యులు ఎన్ సి గంగిరెడ్డి, డాక్టర్ ఎస్వీ కృష్ణారావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకట్రామ్ పాల్గొన్నారు.

మంత్రి ఆదేశంతో తెరుచుకున్న కంచాలమ్మ గండి తూములు

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరం పంచాయతీలోని కంచాలమ్మ గండి చెరువు తూములను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం తెరిచారు. గత వైసిపి ప్రభుత్వం చెరువు తూములు, కాలవలను పూడ్చి వేయడం జరిగింది. దీంతో ఊట చెరువుగా మారింది. ఆయకట్టు పూర్తిగా బీడు భూములుగా మారాయి. ఆయకట్టుదారులు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి చెరువులో నీళ్లు ఉన్న ఆయకట్టు బీడు భూములుగా ఉన్నాయని, దీంతో తాము వ్యవసాయం చేసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి తూములు తెరిసి ఆయకట్టుకు నీళ్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు వెంటనే జెసిబిని ఏర్పాటు చేసి తూములు తెరిపించారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

– అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని డైట్ స్కూల్ హాల్లో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పరీక్షల ద్వారా 14 సంవత్సరాలు వారు చదవగలిగిన, వ్రాయగలిగిన,పదవ తరగతి ఫెయిల్ అయిన,చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు.అలాగే ఇంటర్ చదువు కోవాలనుకున్న వారు 15 సంవత్సరాలు నిండిన, ఇంటర్ ఫెయిల్ అయిన మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర పరిశీలకుల అక్బర్ అలీ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ చదివేవారికి సెలవు దినాల్లో తరగతులు ఉంటాయని,ప్రభుత్వమే సరళమైన భాషలో స్వీయ బోధన కోసం తయారుచేసిన పుస్తకాలు అందజేయబడతాయన్నారు. అలాగే మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు,దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజులో రాయితీ ఉంటుందన్నారు.అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 లతో పాటు అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి అభ్యర్థులకు రూ.1400లు,మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు,మాజీ సైనిక ఉద్యోగులకు రూ.900 ఉంటుందన్నారు.పరీక్షకు హాజరయ్యే వారికి ప్రతి సబ్జెక్టుకు రూ.100 పరీక్ష ఫీజు ఉంటుందన్నారు.డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది చదువు మధ్యలో మానేసిన వారికి, పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి,ఇంటి వద్ద నుండి చదువుకునే వారికి,సెలవులలో చదువుకునే వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి చాలా ఉపయోగపడతాయన్నారు.

కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమ నిర్మించాలి :శంకర్

విశాలాంధ్ర - మైదుకూరు : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,మంగళ వారం నాడు మైదుకూరు పట్టణంలోని మండల ఇంచార్జ్ తహసీల్దార్ మల్లిఖార్జునకి, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు మండల ఇంచార్జ్ తహసీల్దార్ మల్లిఖార్జున స్పందిస్తూ, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషిచేసి నిరుద్యోగ,యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ.నాగేంద్రబాబు, పిఆర్ఎస్ వైఎఫ్ మైదుకూరు పట్టణ పిఆర్ఎస్ వైఎఫ్ నాయకులు హేమంత్,సుబ్బారాయుడు, అహ్మద్,రాము,గణేష్,సప్తగిరి,కొండల నాయుడు పాల్గొన్నారు.

రిమ్స్ కాంట్రాక్టర్ బాల నాగిరెడ్డిని కాంట్రాక్ట్ నుంచి తప్పించాలి :బీజేవైఎం

విశాలాంధ్ర -కడప : రిమ్స్ సర్వజన ఆసుపత్రి ని పరిశీలించిన బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్.బిజెవైఎం ఆధ్వర్యంలో పలు సమస్యల పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గారికి ఫిర్యాదు చేయనున్నామని తెలిపిన బిజె వైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్. ప్రభుత్వం మారినా కొన్ని చోట్ల మాజి ముఖ్యమంత్రి ఫోటో లు తియని రిమ్స్ అధికారులు. వైసిపీ కాంట్రాక్టర్ కనుసన్నల్లో రిమ్స్ కాంట్రాక్ట్. వెంటనే జగన్ ఫోటోలు తొలగించి ప్రధాని మోడీ ప్రస్తుత సిఎం,డిప్యూటీ సిఎం ల ఫోటో లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిమ్స్ కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి గత 20 ఏళ్లుగా రిమ్స్ కాంట్రాక్టు చేస్తూ రిమ్స్ సర్వజన ఆసుపత్రి రిమ్స్ లో పాగా వేసి బాలనాగిరెడ్డి కనుసన్నల్లో పెట్టుకుని కోట్లకు పడగలెత్తారని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆరోపించారు. రిమ్స్ కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి పై రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జనరల్ సెక్రెటరీ సురేంద్ర, అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, ట్రే జరర్ శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, బీజేవైఎం నాయకులు వినోద్ రెడ్డి, వెంకట్, షణ్ముఖ్ రెడ్డి, దినేష్, మరికొంత మంది పాల్గొన్నారు.

నేటి నుంచి హర్ ఘర్ తిరంగా :రమేష్‌నాయుడు



విశాలాంధ్ర -రాజంపేట: రాజాధికా అమృత మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఈనెల 6న హార్బర్ తిరంగా కార్యక్రమం పై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్ పెయింటింగ్ చర్చ వేదికలు పోస్టర్ మేకింగ్ జంగిల్స్ రూపొందించడంపై పోటీలు నిర్వహించాలని తెలిపారు.

పేదల గుడిసెలను కాల్చి వేయడం దుర్మార్గ చర్య - సీపీఐ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో వివిధ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలు గూడు లేక అవస్థలు పడుతుంటే వారికి అండగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిలిచి భూ పోరాటం ద్వారా గుడిసెలు వేయిస్తే అది చూసి కడుపు మండిన ఆ ప్రాంతంలోని పెత్తందారులు అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు అందరూ ఏకమై ఎలాగైనా ఈ గుడిసెలు తొలగించాలని కంకణం కట్టుకొని గత నెలకాలంగా సర్వే నెంబరు 15 80 గుడిసెలు వేసుకున్న పేదలపై సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో రెవిన్యూ సిబ్బంది పోలీసులు మంది మార్బలంతో జెసిబి లతో గుడిసెలకు పెట్రోల్ పోసి నిప్పంటించడం దుర్మార్గపు చర్య అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఖండించారు. మంగళవారం కాలి బూడిదైన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భాకరాపేట డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో పేదల గుడిసెలు వేసుకుంటే వాటిని ఏ విధంగా అయినా తొలగించాలని ఆ చుట్టుపక్కల భూములకు విలువ తగ్గుతుందని అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీనాయకులు సిండికేట్ అయినారు కిందిస్థాయి రెవిన్యూ అధికారులు మొదలుకొని పై స్థాయి వరకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పడంతో రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని దీనికి ప్రధానమైన కారణం వీఆర్వో సుధాకర్ భూకబ్జాదారులతో చేయి కలిపి ఈ తంతు కొనసాగిస్తున్నాడని కొత్తగా వచ్చిన తాసిల్దారు తన ప్రతాపం చూపించాలని గుడిశవాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని కనీసం మానవత్వం కూడా మరిచిపోయి పేదలను పిలిచి మాట్లాడాల్సింది పోయి ఉన్నపలంగా ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండా రాత్రిపూట దొంగలుగా వచ్చి గుడిసెను కూల్చి కాల్చివేయడం అవివేక చర్య అని నిజంగా ఈ రెవెన్యూ అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే విద్యానగర్ నుంచి బైనపల్లి వరకు కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. వీఆర్వో సుధాకర్ అయితే ఏకంగా తానే బోర్డు పెడతాడు తానే కంచేస్తాడు. వీరి వ్యవహారం ఏ విధంగా ఉందంటే కంచే చేను మేస్తే కాచే వాడెవరు అన్న చందంగా ఉందని ప్రభుత్వం రక్షించాల్సిన రెవిన్యూ అధికారులు భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయి బక్షించడానికి ప్రయత్నిస్తున్నారని తిరిగి మళ్లీ పేదల జోలికి వస్తే ఎన్నిసార్లు కూల్చినా కాల్చినా ఉంటే భూమి తల్లి ఒడిలో ఉంటాం లేకుంటే జైల్లో ఉంటాం తప్ప పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, బద్వేల్ మండల రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య విజయమ్మ నాయకులు సుధాకర్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

విశాలాంధ్ర - వీరబల్లి : రుణాలు సక్రమంగా చెల్లించాలని ఏరియా కోఆర్డినేటర్ కొండా. శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో జరిగిన విఓఏల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ సంఘాలకు అందజేస్తున్న ఋణాలతో మంచి జీవనోపాదుల ఏర్పాటుకు కృషి చేయాలని సిబ్బందికి ఆదేశించారు.జిల్లా ఎన్. టి.ఆర్. పెన్షనల కోర్డినేటర్ ధర్మరాజు మాట్లాడుచు అభయహస్తం పెన్షన్ వస్తూ ఆగిపోయిన పెన్షనర్లకు మళ్ళీ పెన్షన్ వచ్చేలా రోల్ బ్యాక్ చేస్తామన్నారు.జిల్లా జీవనోపాదుల కోఆర్డినేటర్ గంగార్జున మాట్లాడుతూ కేంద్ర పథకమైన లఖ్ పతీ దీదీ సర్వే పూర్తిచేయాలని కోరారు.లీగల్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ మండలంలో సంఘాలన్నీ ఏ గ్రేడ్ లోకి తీసుకొనిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి,సీసీలు కృష్ణయ్య,నాగేంద్ర,శుభద్రమ్మ,వెంకటలక్ష్మి,అకౌంటెంట్లు రాజు,మరియమ్మ పాల్గొన్నారు.

క్యాన్సర్ స్కీనింగ్ సర్వే పక్కగా నిర్వహించాలి

విశాలాంధ్ర- రామాపురం : ఆగస్టు 15నుండి నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వేను పక్కగా నిర్వహించాలని డిఈఎంఓ దేవ శిరోమణి మండల వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజుల నుండి తల్లిపాల వారోత్సవాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్నాయన్నారు. ఆగస్టు 15 నుండి గ్రామాల్లో క్యాన్సర్ స్కీనింగ్ సర్వేలో పాల్గొని సర్వే విజయవంతం చేయాలన్నారు.విష జ్వరాలు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

తల్లిపాలపై వాడవాడలా అవగాహన..సీడీపీఓ ముంతాజ్‌బేగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బాలల సంపూర్ణ ఎదుగుదల కోసం తల్లిపాల ప్రాధాన్యంపై అందరినీ చైతన్యపరచేందుకు అంగన్‌వాడీ కేంద్రాల వారీగా ప్రచార జాగృతి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 1 నుంచి ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు నేటితో ముగియనున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల ప్రాముఖ్యతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ వివరాలు ఏమిటంటే...బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు మొదటి టీకాగా ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ ముంతాజ్‌బేగం స్పష్టం చేశారు. ఈ అంశాన్ని వివరిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సదస్సులతో పాటు ర్యాలీలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.ఎర్రగుంట్ల మండలంలో తల్లిపాలపై వాడవాడలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి: రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-సిద్ధవటం : రైతులు పండించిన ప్రతి పంటలనుఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రతి రైతు, రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సిద్ధవటం మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేసిన పంటను ఈ- పంట నమోదు చేస్తేనే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సన్మానిది,పంట నష్ట పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీ విత్తనాలు లబ్ధి, పంట ఉత్పత్తుల కొనగోలు, పంటల భీమా వంటి ప్రభుత్వ పరమైన ప్రయోజనాలు వర్తిస్తాయి కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు ప్రక్రియను సద్విని యోగించుకోవాలని సూచించారు.

సీఐని కలిసిన కూటమి నేతలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ బాబును మంగళ వారం ఎన్డీఏ కూటమి నేతలు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పండ్లు, మిఠాయిలు, బొకేలు అందజేయడంతో పాటు దుశ్శాలువలు, పూల మాలలతో సత్కరించారు. సీఐని కలిసిన వారిలో మార్కెట్ యార్డు మాజీ కమిటీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి, జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్, చిలమకూరు ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్, కె.శివ శంకర్‌రెడ్డి, తుంగా మోహన్, మల్లు రమణారెడ్డి, శివారెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, తుమ్మలపల్లె గంగాధర్‌రెడ్డి, మేకల హరినాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం :సిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని మదనపల్లె 1 టౌన్ నూతన సీఐ చాంద్ బాషా తెలిపారు. సీఐగా చాంద్ బాష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయప్రవీణ్ కుమార్ నాలుగు రోజుల క్రితం సీఐల బదిలీలు, నియామక ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన వల్లిబాష జిల్లాలోని రాయచోటి హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించి, ఆయన స్థానంలో సీఐ ప్రసాద్‌ను నియమించారు. వారం రోజుల్లోనే సీఐ ప్రసాద్‌ను బదిలీ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు కొత్త సీఐగా చాంద్ బాషను నియమించడం విశేషం.

గంజాయి మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై ఎస్‌కేయం హుస్సేన్ గంజాయి మాదక ద్రవ్యలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారులు నియమ నిబంధనలను తప్పక పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు ఆర్‌సి ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఆన్‌లైన్ లోను యాప్ లు బెట్టింగుల ద్వారా విద్యార్థులకు మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు,వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోనిజిల్లా అడిషనల్ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ విక్టర్ మనోహర్ ఆశాడే సమావేశానికి హాజర య్యారు. ఇందులో ఎల్సిడిసి సర్వేపై ఆరా తీసి సర్వే ప్రగతిని సస్పెక్టెడ్ కేసులను పరిశీలించారు. అలాగే కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశా డే ఎజెండాలో భాగమైన తల్లిపాల ప్రాముఖ్యత, ఈనెల 20వ తేదీన జరిగే డి వార్మింగ్ డే, స్టాప్ డయేరియా కార్యక్రమము, ఎంఎంవివై కార్యక్రమము మొదలగు వాటిపైన రివ్యూ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎన్. సంపత్ కుమార్, సూపర్వైజర్లు ఎస్. పుష్పరాజు,రమణమ్మ,హెల్త్ అసిస్టెంట్లు, మాధవ నాయుడు వెంకటేశ్వర్లు రక్త పరీక్ష అధికారి రమణ కుమార్ సిహెచ్‌ఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తెస్తున్న వ్యక్తి అరెస్ట్ : సీఐ

విశాలాంధ్ర-మదనపల్లె : కర్ణాటక మద్యం అక్రమంగా తెస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ములకలచెరువు ఎస్ఈబి సీఐ రామ్మోహన్ తెలిపారు. అరెస్టుకు సంబం దించి సీఐ మంగళవారం మీడియాకు తెలిపిన వివరాలు మండలంలోని దేవలచెరువు పంచాయతీ, చిటికివారిపల్లికి చెందిన వడ్డీ రామచంద్ర కుమారుడు రమణప్ప(43), కర్ణాటక నుంచి టెట్రా ప్యాకెట్లు 40 బ్యాగులో తెస్తున్నట్లు సమాచారం రావడం జరిగిందన్నారు. వెంటనే వెళ్లి నిందితున్ని పెద్దపాల్యం వేపూరు కోటకు వెళ్లే మార్గంలోని బత్తలాపురం క్రాస్ వద్ద అరెస్టు చేసి మద్యం ప్యాకెట్లు సీజ్ చేసి కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

ఆదిత్య కళాశాలలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్‌పై అవగాహన

విశాలాంధ్ర -మదనపల్లి: సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ యాంటీ డ్రగ్ కంట్రోల్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మదనపల్లి నగర డిఎస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడకూడదని దానివల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని డ్రగ్స్ వాడటం వలన జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం వస్తుందని అలాగే కొత్తగా కాలేజీకి వస్తున్న జూనియర్ విద్యార్థులను రాగింగ్ చేయకూడదని వారిని సోదర భావంతో ఆహ్వానించాలని ఒకవేళ ఏ విద్యార్థి అయినా ర్యాగింగ్‌కు పాల్పడితే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని వివరించారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ లాంటి మా దగ్గర ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి నగర సర్కిల్ ఇన్స్పెక్టర్, శేఖర్ మరియు హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక దందా చేస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే షాజహాన్ భాషా

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నా పేరు చెప్పుకొని అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది వైఎస్ఆర్సిపి సంఘవిద్రోహశక్తులు ఇసుక అక్రమ రవాణా భూ కబ్జాలు వంటి కార్యకలాపాలకు పాల్పడుతూ నేను చెప్పినట్లు అధికారుల బురిడీ కొట్టిస్తూ నాకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా పేరు చెప్పి ఇలాంటి పనులు చేస్తున్న వారి పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు జాగ్రత్తగా ఉండి తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జునైదు,తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెళ్లశివన్న, సో ఆఫ్ సీనా, షంషేర్, ఎస్ఏ మస్తాన్, రఘుపతి నాయుడు ఇంతియాజ్ నవీన్ చౌదరి, సంఘం హరి, వ్యక్తిగత సహాయకులు బాలు కాజా రెడ్డి, ముట్టుకు శివ మహా న్యూస్ అధినేత నక్కింటి మోహన పులి మహాలక్ష్మి, రాధమ్మ నాగమణి రెడ్డిభూ నాగు. పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శిశుమరణాల అదుపు తల్లిపాలతో సాధ్యం:ఎంపిడిఓ

విశాలాంధ్ర- పీలేరు : పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన అర్ధగంటలోపు ఇచ్చే అమ్మపాలు కావాలని, పీలేరు ఎంపిడిఓ ఉపేంద్రరెడ్డి పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం పిహెచ్‌సి తలుపులలో నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల నెలసరి సమావేశములో ఉపేంద్రరెడ్డి పాల్గొని ప్రసంగిం చారు. శిశువుకు మేధస్సు, జ్ఞాపకశక్తి, తెలివితేటలు, ఎదుగుదలకు తల్లి పాలు దోహదం చేస్తాయన్నారు. శిశువుకి పాలు పట్టడం ద్వారా తల్లికి రొమ్ము, అండాశయ క్యాన్సర్లు, రక్తహీనత, ఎముకల బలహీనత, ప్రసవానంతర రక్తస్రావాలు అపవచ్చునని డాక్టర్. చంద్రశేఖర్, ఉపేంద్రరెడ్డి ఆశా కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చుండూరు మృతవీరులకు ఘన నివాళి

33 ఏళ్ళ చుండూరు నెత్తుటి గాయం

విశాలాంధ్ర- పీలేరు : తరతరాలుగా కొనసాగుతున్న శ్రమదోపిడి, వర్ణ వివక్ష, కుల వివక్షలైంగిక హింసలకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనా పోరాటాల్లో అసువులు బాసిన చుండూరు దళిత మృత వీరులకు మాలమహానాడు కార్యాలయంలో కొవ్వొత్తులు వెలిగించి పుష్పాలతో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ దోపిడీదారులే పాలకులుగా, హంతకవర్గమే అధికారులుగా కొనసాగుతున్న నేటి వ్యవస్థలో న్యాయం కోసం పోరాడుతున్న బాధితులకు న్యాయం దక్కడం లేదు భారతదేశంలో ప్రభుత్వ వ్యవస్థల పట్ల సామాన్య పేద మధ్య తరగతి ప్రజలు ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలతో పాటు మహిళలు ఇతర అణగారిన వర్గాల ప్రజలు ఎందుకు నమ్మకం విశ్వాసం గౌరవం కోల్పోతున్నారని అన్నారు. చుండూరు మృత వీరులకు కన్నీటి నివాళులు ఈ సందర్భంగా అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరి మడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, సీనియర్ నాయకులు కె. గట్టప్ప, మండల ఉపాధ్యక్షులు గుర్రం లోకనాథం, మండల కార్యవర్గ సభ్యులు తుమ్మల రవికుమార్, దుబ్బావెంకటరమణ,ఎ రెడ్డప్ప పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(ఎస్ఐఆర్‌డిఎస్) ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంపై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నల్లబల్లి హిమబిందు పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు అమృతంతో సమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డిఎస్ ప్రెసిడెంట్ ఎంపీ సుబ్బారెడ్డి, డీపీఎంఓ శివశంకరయ్య, సూపర్‌వైజర్ రాజారత్నం, హెచ్‌వీలు సిద్ధారెడ్డి, హెల్త్ సెక్రటరీలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయించే విప్లవ సూర్యుడు గద్దరన్న

విశాలాంధ్ర- పీలేరు : ప్రజా యుద్ధనౌక గద్దరన్న ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో అంబేద్కర్ కూడలి నందు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ పాటలతో విప్లవాన్ని, మాటలతో చైతన్యాన్ని కలిగించే విప్లవ వీరుడు ప్రజా యుద్ధ నౌక గద్దరన్న అని, తన ఆట పాటలతో విప్లవ ఉద్యమాన్ని ఉవ్వెత్తుకు స్థాయికి తీసుకెళ్లారని బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్న టువంటి సమాజాన్ని ఆయన కన్న కలలను సహకారం చేసే విధంగా తన పాటలు, ఆటలు ద్వారా నిద్రపోతున్నటువంటి బహుజన ప్రజల్ని గాఢ నిద్ర నుండి లేపిన మధురమైన గొంతు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో పీడిత వర్గాల ప్రజలు రాజకీయ అధికారం కోసం ప్రయాణించాలని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరమడకల నాగరాజు, నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, పల్లె పోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ ,బాలు గురునాథ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలకు,ఆశాలకు ఆశా డే సమావేశం

విశాలాంధ్ర -కడప : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము అగాడి వీధి, కడప నందు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు ఆశా డే సమావేశం జరిగింది. ఈ సమావేశము నందు భారతి డెమో గారు గర్భవతులకు ఇచ్చు సేవల గురించి మరియు ఆశా కార్యకర్తల విధి-విధానాల గురించి తెలియజేయడం జరిగినది. మాతృ మరణములు, శిశు మరణములు సంభవించకుండా ఉండాలంటే కిల్కారి (చిన్నారిచిరునవ్వు) సేవల గురించి అవగాహన కల్పించవలెనని, కిల్కారి సేవలు అంటే గర్భవతి 12వ వారం నుండి ప్రసవం అయ్యేవరకు మరియు ప్రసవము అయిన తరువాత బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరకు అందించే సేవలు గురించి వారమునకు ఒకసారి చొప్పున 72 వారములకు 72 సార్లు ఫోన్ ద్వారా గర్భవతులు మరియు తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పోషక విలువలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు మరియు వ్యాధి నిరోధక టీకాల గురించి తెలియజేయడం జరుగుతుంది. ప్రతి గర్భవతి తమ ఏ.ఎన్.ఎం దగ్గర పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పాలేశ్వరరావు లీగల్ కన్సల్టెంట్ బేటి బచావో- బేటి పడావో పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ సమావేశమునందు డాక్టర్ శ్రావణి వైద్యాధికారి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఈ సమావేశమునకు భారతి డెమో, పుల్లయ్య సి. హెచ్.ఓ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఆసుపత్రి సిబ్బంది హాజరైనారు.

ట్రిపుల్ ఈ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము వారు కోర్ కంపెనీలలో ఈఈఈ విద్యార్థులకు అవకాశాలపై అతిథి ఉపన్యాసం ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ సాయి చరణ్ రెడ్డి, ఇన్వర్టర్ ఇంజనీర్,అండ్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యకమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లో ఈఈఈ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు వాటి గురుంచి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ, ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ పరిశ్రమ, ఆటోమేషన్ మరియు కంట్రోల్ సిస్టమ్స్, టెలికమ్యూని కేషన్స్ రంగాలపై దృష్టి సాధించాలని, ఈ రంగాలలో మెరుగుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఎలక్ట్రికల్ సర్క్యూట్‌లు, కంట్రోల్ సిస్టమ్స్, పవర్ సిస్టమ్స్ మరియు ఎలక్ట్రానిక్స్‌లో సాంకేతిక నైపుణ్యాలు ను పెంపొందించు కోవాలని, అంతే కాకుండా మాట్లాబ్,సిములింక్, పిస్పైస్ , ఆటోకాడ్ మొదలైన వాటిలో సాఫ్ట్‌వేర్ నైపుణ్యం ను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి లో నిర్వహించే గేట్ పరీక్షల్లో ఉతీర్ణులు అయితే ప్రభుత్వ ఉద్యోగాలు త్వరితగా లభిస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో డా. ఎ వి పవన్ కుమార్, విభాగాధిపతి, వెంకటేష్, సహాయ ఆచార్యులు, ఈఈఈ విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

- హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర (రవి) మాదిగ

విశాలాంధ్ర-మదనపల్లి: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించిన నేపథ్యంలో సోమవారం మదనపల్లి పట్టణంలోని కుమారపురం నందు మాదిగ యువతీ, యువకులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ సమాజంలో అన్ని పేదవర్గాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎస్సీలోని 59 షెడ్యూల్ కులాలు వారి వారి జనాభా ప్రదిపాదికన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన రిజర్వేషన్లు అందరికీ సమానంగా అందాలనే లక్ష్యంతో అభినవ అంబేద్కర్ మహాజననేత మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా ప్రధాని మోడీ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్ర మంత్రులు అమిత్ షా కిషన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చిన్ని,రేవతి, మాధవి, భారతి, అమ్ములు, రెడ్డిరాణి,భాను, గంగరాజమ్మ, సుమి, సావిత్రి, ఆదిలక్ష్మమ్మ, అంజమ్మ, పార్వతమ్మ, నారాయణమ్మ, భువన, రెడ్డమ్మ, గంగాధర్, వెంకటరమణ,రాంబాబు,అంజిబాబు,శివప్రసాద్,సత్యనారాయణ,బాబు,రాజి,మనోజ్,రెడ్డి, విశాల్,శ్రీనివాసులు,చందు,బాలు,రాజు,చేతు,గిరీష్,రమణ,అశోక్,గౌతమ్,మరియు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞతలు

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కడప జిల్లా ప్రెసిడెంట్ రమేష్ కుమార్ మరియు సెక్రటరీ సుదర్శన రెడ్డి

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా ఎన్జీవోస్ సహకార గృహ నిర్మాణ సంస్థ నందు కొండారెడ్డి కాలంలో జరిగిన అవినీతి మరియు అక్రమాల యందు గతంలో కొందరు డైరెక్టర్లు మరియు కొన్ని సంఘాల ప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా సహకార శాఖ కమిషనర్ వారు ప్రాథమిక విచారణ జరిపించి ఇందులో అక్రమాలు జరిగినవని గుర్తించిగత సంవత్సరం 23న అండర్ సెక్షన్ 51/ఏపీసీఎస్ 1964 ప్రకారము పూర్తి స్థాయి విచారణకు సహకార శాఖ కమిషనర్ వారు ఆదేశించారు. అయితే సొసైటీ అధ్యక్షులు కొండారెడ్డి, అప్పటి ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డి మరియు సజ్జల రామకృష్ణారెడ్డి సహకారంతో విచారణపై స్టే తెచ్చుకున్నారు. కొండారెడ్డి తమ కాలంలో 500 ఇళ్ల స్థలాలు, గతంలో జరిగిన పద్ధతిలో కాకుండా, సభ్యులు అప్లికేషన్స్ పెట్టుకో వాలని కొత్త పద్ధతి ప్రారంభించి సీనియర్ సభ్యులకు కేటాయించకుండా జూనియర్లకు కేటాయించడం జరిగినది. అలాగే అపాన్ట్మెంట్ కేటాయింపులలో చాలా అవకతవకలు జరిగినవి. అపాన్ట్మెంట్ కన్స్ట్రక్షన్ ఎలిజిబుల్ ఇంజనీర్ ద్వారా కాకుండా అధ్యక్షులు వారె ఇంజినీర్‌గా కట్టడం జరిగినది. కొండారెడ్డి కాలంలో పూర్తిస్థాయిలో విచారణ జరిగితే చాలా విషయాలు బయటకు వస్తాయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విన్నపము మేరకు ప్రస్తుత ప్రభుత్వ స్టే ఉపహరించి జె.సురేష్ కుమార్ ప్రొద్దుటూర్ డిఎల్‌సిఒ, వారిని ఎంక్వైరీ ఆఫీసర్‌గా నియమించడం జరిగినది. కడప జిల్లా ఎన్జీవోస్ సహకార గృహ నిర్మాణ సంస్థ సభ్యులకు తెలియజేయడం ఏమనగా ఎవరికైనా అపాన్ట్మెంట్ నందు గాని మరియు స్థలాల కేటాయింపులలో ఉన్న కానీ అన్యాయము జరిగినట్లయితే ఎంక్వైరీ ఆఫీసర్ దృష్టికి గాని లేదా సంఘం దృష్టికి గాని తీసుకు వచ్చినట్లయితే తగు విచారణ జరుగుతుందని తెలియజేసు కొంటున్నాము. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విన్నపము మేరకు స్టే వ్యవహరించి ఎంక్వైరీ జరుగుటకు ఆదేశించినందుకు ప్రస్తుత ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెసరర్ చంద్ర శేఖర్,జిల్లా పబ్లిసిటీ సెక్రెటరీ శేషు, సిటి ప్రెసిడెంట్ క్రిష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

గద్దర్ పాట ప్రజలకు మహాశక్తివంతమైనది

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రజా సాంస్కృతిక యోధులు గద్దర్ ప్రజల్ని మహాశక్తివంతులుగా మార్చడానికి తీసుకున్న ఏకైక ఆయుధం పాట. పాటే ప్రజలకు మహా శక్తివంతమైందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య కొనియాడారు. మంగళవారం మదనపల్లి రామారావు కాలనీలోని ఏఐటియుసి కార్యాలయంలో కార్మికుల ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ పీడిత వర్గాల గొంతుకగా నిలిచి, పాటనే అస్త్రంగా చేసుకుని ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని అన్నారు. గద్దర్ సాహిత్యం జీవితం వేరు వేరుగా చూడలేమన్నారు. సమాజం లో భావ విప్లవం సాంస్కృతిక విప్లవం రెండూ నిరంతరం కొనసాగాలని సూచించాడు. తెలంగాణా రాష్ట్రం లో అక్కడి ప్రభుత్వం గద్దర్ పేరు మీదా గద్దర్ స్మారక అవార్డులు ఇవ్వాలని తీర్మానం చేసినట్టు గానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం గద్దర్ జయంతి రోజున గద్దర్ స్మారక అవార్డులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి సాంబ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణప్ప మాట్లాడుతూ గద్దర్ పాటల ద్వారా నే యువత విప్లవోద్యమం లోకి వెళ్లారని ,ఎర్రజెండా పోరాటాలలో గద్దర్ పాట ప్రజాదరణ పొందింది అని అన్నారు గద్దర్ అంటే ఒక చైతన్యం, స్ఫూర్తి, త్యాగానికి ప్రతీకగా వారు అభివర్ణించారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా కార్యదర్శి జింకా నాగరాజు, అన్నమయ్య జిల్లా ఏఐటియుసి మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముబారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప, దేవేంద్ర, నాగేశ్వరి, రమణమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

వాల్మీకిపురం స్కౌట్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లి : వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సంతోష్ రెడ్డి, ఉదయ్ చరణ్ లు ఆగష్టు 15న రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్.ఎం. సావిత్రి గారు తెలిపారు. వీరు ఈ నెల 7వ తేది నుండి 14వ తేది వరకు రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మార్చ్ ఫాస్ట్ శిక్షణా తరగతులకు హాజరై తర్ఫీదు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ సేవాదృక్పథం, దేశభక్తికి మారుపేరు స్కౌట్ అండ్ గైడ్స్ అని, ఇది విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొంది స్తుందని అన్నారు. జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మా పాఠశాల విద్యార్థులు పాల్గొనటం గర్వకారణంగా ఉందని అన్నారు.

దాతల దాతృత్వం-ఎన్‌సిసి గదికి శ్రీకారం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పాత బస్టాండ్ లోని జిల్లా పరిషత్ (ప్రధాన) ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్.సురేంద్ర నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు ఈ.రవీంద్ర నాదరెడ్డి, ఎన్.వెంకటేశ్వర రెడ్డి లు వారి సొంత నిధులతో రెండు లక్షల రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో, అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు అందుబాటులో అనుకూలంగా ఎన్‌సిసి గదిని నిర్మించారు. గదిని పీలేరు మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్.సురేంద్ర నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆర్.సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్సిసి క్రమశిక్షణకు, సహకారానికి, సేవ భావానికి, సహనానికి మారుపేరని అన్నారు. ఎన్.సి.సి కోటా వల్ల చాలామంది విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఉన్నత విద్యా కోర్సులలో సీట్లు పొందవచ్చునని అన్నారు. పై కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్ ఎన్.జైపాల్ రెడ్డి, ఎన్.సి.సి కెడిట్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నాడు సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనతో ముచ్చటించారు.

భూ ఆక్రమణలపై విచారణ జరిపిస్తాం:ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: కె వెలమవారిపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలో భూ ఆక్రమణలపై విచారణ జరిపిస్తామని, ఇక్కడ వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, ఇందులో ఆక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదలే ప్రసక్తేలేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తేల్చి చెప్పారు. వెలమవారిపల్లె గ్రామంలో కబ్జాకు గురైన స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలమవారిపల్లెలో కబ్జాకు గురైన భూముల గురించి గతంలో తాము జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కానీ అధికారులు మాత్రం ఉన్నతాధికారులకు తెలియజేశా మంటున్నారు. ఇందులో నిజమైతే పర్వాలేదు లేదంటే అధికారులపై కూడా విచారణ జరిపిస్తామన్నారు. ఈ విష యమై త్వరలో కలెక్టరును సంప్రదించి భూకబ్జాకు సంబంధిం చిన అన్ని వివరాలను అందజేస్తామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తావ న్నారు. భూబకాసులపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునే ప్రసక్తేలేదని మరోమారు హెచ్చరించారు. టీడీపీ నాయకులు బొజ్జా మైసూరారెడ్డి, వెంకటేశ్వర్లు, బాబు, నారేపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులు దుర్వినియోగం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మేజర్ పంచాయతీలో మూడు కోట్ల మేర నిధులు దుర్వినియోగమైనట్లు ఉన్నతాధికారులు విచారణలో తేటతెల్లమైందని పీలేరు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి,ఈవో గురు మోహన్ వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు వచ్చిన వివిధ కథనాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లి డి ఎల్పిఓ ఉన్నతాధికారులు పీలేరు పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. సమగ్రమైన నివేదికను డిఎల్పిఓ,జిల్లా కలెక్టర్కు అందించడం కూడా జరిగిందని వారు వెల్లడించారు. ప్రస్తుతం పంచాయతీ ఖాతాలో ఆరు లక్షలు మాత్రమే గ్రాంట్ ఉందని మిగతా సొమ్ము లేదని పంచాయతీ అనుమతులు లేకుండా పంచాయతీరాజ్ ఆదేశాలు కూడా ఇవ్వకుండా జిల్లా అధికారుల ప్రమేయం కూడా లేకుండా బిల్లులు స్వాహా చేసినట్లు వెల్లడైందన్నారు. షోకజ్ నోటీసులు తీసుకున్న17 రోజుల లోపల సంజయిషీలు ఇవ్వాలని, లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ సిద్ధముగా ఉన్నారని తెలిపారు.

రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసులను కలిసిన జిల్లా ఎన్‌జివో నేతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప రీజినల్ డైరెక్టర్ అఫ్ హెల్త్ అదికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపియన్జిజివో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసుల, జిల్లా కార్యదర్శి డి రవికుమార్, జిల్లా నాయకులు శ్రేను, బాలపుల్లయ్య,సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలెశ్వేర్ రెడ్డి సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జోతి, ఉమెన్ వింగ్ నాయకులు గౌరీ, జోతి, సుహాసిని, నిర్మల, అందరూ ఆర్ డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బంది కి అన్ని క్యాడర్స్ వారిని సీనియర్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని కోరగా, ఆర్‌డి పరిశీలించి ప్రమోషన్స్ కలిపిస్తాన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జనసేన కడప నియోజకవర్గ కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఎన్జీవో కాలనీలోని గంగమ్మ దేవాలయం వద్ద సభ్యత్వ నమోదుగా పాల్గొన్నారు. జనసేన నాయకులు జీ.వి. రమణ, మాలే శివ చేపట్టిన నమోదు కార్యక్రమానికి సుంకర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 18 నుంచి ఈనెల 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కొనసాగిందని తెలిపారు. కడప నియోజకవర్గంలో 4000 పైచిలుకు సభ్యత్వ నమోదు చేశామని చెప్పారు. రాష్ట్రంలో 12 లక్షల పైచిలుకు సభ్యత్వాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆవుల ఓబులేసు, రవీంద్రబాబు, చింతల రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, నరేంద్ర, చలపతి, రాజు, సుబ్రహ్మణ్యం, తోట నాగరాజు, అశోక్, రామకృష్ణ (కున్ని), లావణ్య, శశిరేఖ, లహరి, పాల్గొన్నారు.

తాగునిటీ పైపులైన్ కు మరమ్మత్తులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఓ ప్రవేట్ కంపెనీ జియో సంస్థ యంత్రంతో భూమిలో వెయిర్ లను అమర్చారు ఆ క్రమంలో మండల ప్రజలు తాగునీటి పైపు లైన్ పగిలిపోవడంతో పంచాయతీ కార్మికులు మారమ్మతులు చేసేందుకు ప్రయత్నంనం చేశారు దింతో ఆర్ డబ్ల్యూఎస్ జేఈ ప్రసాద్ పరిశీలించి వాటికీ కావాల్సిన పైపులు తీసుకోని మరమ్మతులు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఈఓపిర్డి సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహా విద్యార్టుల సమస్యల పైన కలెక్టర్ రేట్ వద్ద హాస్టల్ విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన, పేద విద్యార్థులు చదువు అభ్యసించాలంటే సంక్షేమ వసతి గృహాలు తప్ప మరే గత్యంతరంలేని స్థితి నెలకొంది.ఇటువంటి పరిస్థితులలో జిల్లా వ్యాప్తంగా 75% ప్రభుత్వ వసతి గృహాలు అద్దె భవనాలలో ఉన్నాయి. 25% ప్రభుత్వ భవనాలు ఉన్నప్పటికీ శిథిలావస్థకు చేరుకొని వర్షం పడినప్పుడు తడవడం, గోడలు ముట్టుకుంటే కరెంటు షాక్ తగలడం, ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితులలో వసతి గృహాలు ఉన్నాయని వారు అన్నారు. అదేవిధంగా అనేక హాస్టల్స్ లో త్రాగడానికి నీరు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అమ్మాయిల హాస్టల్స్ దగ్గర సి.సి కెమెరాలు లేకపోవడం వలన ఆకతాయిలు హాస్టల్స్ చుట్టూ తిరుగుతూ విద్యార్థినిలను వేధిస్తున్నారనీ వారు అన్నారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో మెస్ బిల్లు 2,500కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కొత్తగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కావడం ఎనిమిది డిగ్రీ కళాశాలలు 8 జూనియర్ కళాశాలలు,6 ఒకేషనల్ కళాశాలలు, రెండు పాలి టెక్నిక్ కళాశాలలు,రెండు ఐటిఐ కళాశాలలు ఉన్నాయి. వందల మంది విద్యా ర్థులు ఆయా కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ వసతి గృహాలలో సీట్లు పరిమితంగా ఉండటం వలన అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్స్‌లో సీట్లు లభించకపోవడం వలన అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం నెలకొందని హాస్టల్స్‌లో సీట్ల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు కార్తీక్, నాయకులు వాసుదేవ నాయక్, కుమార్, సతీష్ నాయక్, మురళి , సుభాన్ భాష, అంజన్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై సీఎంతో ఆది, భూపేష్ భేటీ !

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నేతలను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలన, ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, ఎన్డీఏ సర్కార్ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ప్రజల్లో జరుగుతున్న చర్చను నేతలు చంద్రబాబుకు వివరించినట్లు సమాచారం. అలాగే నాయకులు నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా వాటి పరిష్కారానికి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ఎమ్మెల్యే ఆది చర్యలు ప్రారంభించడంతో నియోజకవర్గంలోహర్షం వ్యక్తమవుతున్న నేపథ్యంలో నేతలను చంద్రబాబు అభినందించినట్లు సమాచారం.

రైతుల పొలాల వద్ద ఈ పంట నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-సిద్ధవటం : రైతుల పొలాల వద్దకే వెళ్లి ఈ పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సిద్ధవటం తాసిల్దార్ ము రా షావలి.తెలియజేశారు. మండలం బొగ్గు డివారిపల్లి గ్రామం సచివాలయం సమీపంలోని రైతు సాగుచేసిన పసుపు పంటను పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ చేయించారు. ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవడం వలన ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ఇన్పుట్ సబ్సిడీ పంట బీమా పంట రుణాలు తదితర పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రభుత్వ నుండి రైతులకు వచ్చే లాభాలు గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈక్రా బుకింగ్ చేయించుకోవాలని ఇలా చేయించుకోవడం వల్ల ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వారు అందుకోవచ్చు అన్నారు.ఈ పంట నమోదు వ్యవసాయ సిబ్బంది వీఆర్వో రేణుక రైతుల ను పిలిపించిచేయించడం క్రాప్ బుకింగ్ చేయించారు..

దళితుల జోలికొస్తే ఖబడ్దార్ - దళిత సంఘాలు

విశాలాంధ్ర-రాజంపేట: ఎవరైనా దళితుల జోలికొస్తే వారి తోలు తీసి డబ్బులు కుట్టించుకుంటామని ఏపీ ఎమ్మార్పీఎస్ మరియు మాల మహానాడు నాయకులు హెచ్చరించారు. సోమవారం కొందరు టిడిపి నేతలు మునిసిపల్ కమిషనర్ రాంబాబుతో తొలగించిన మునిసిపల్ కార్మికులను ఇవి తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒత్తిడి చేయడంతో మంగళవారం దళిత సంఘాల నేతలు ఆగ్రహించి ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన మునిసిపల్ కమిషనర్ రాంబాబు పై టిడిపి నాయకుల దౌర్జన్యం అధికార మదమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దౌర్జన్యాలకు పాల్పడితే సహించబోమని, మునిసిపల్ కమిషనర్ పై జరిగిన దౌర్జన్యాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. కమిషనర్ పై దౌర్జన్యానికి పాల్పడిన టిడిపి నాయకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన ఘటనపై అర్బన్ సీఐ మద్దయ్య ఆచారికి, సబ్ కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలనాధికారిని సుజాతకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు జీరో పల్లి భాస్కర్, సత్యాల రామకృష్ణ, దండు గోపి, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పెంచలయ్య, గొంటు మణి, శ్రీనివాసులు, శేఖర్, బాబు మరియు మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్లలో చేయడం నేరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్లలో చెయ్యడం నేరముని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్. పి. శాంతి కళ పేర్కొన్నారు. లింగ నిర్ధారణ నిషేధచట్టం వెరిఫికేషన్‌లో భాగంగా మంగళవారం జమ్మలమడుగులోని సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ ను సందర్శించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ కేవలం బిడ్డ ఎదుగుదల, లోపాలను చూడడానికి మాత్రమేనని మగ, ఆడ అనే లింగానిర్ధారణ కు కాదని తెలిపారు. అలా లింగ నిర్ధారణ చేస్తే అలాంటి స్కానింగ్ సెంటర్లకు రూ.50,000 జరిమానా విధిస్తామన్నారు. డాక్టర్‌కు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.

సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఆరోగ్యమాత ఉత్సవాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగత్ జనని, ఆరోగ్య ప్రధాయిని, అద్భుతాల మరియ తల్లి, కడప వేలంగిణి ఆరోగ్యమాత ఉత్సవాలు సెప్టెంబర్ 7, 8 తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్నవని, ఈ మహోత్సవాలలో అందరూ పాల్గొని మరియతల్లి ద్వారా మేలైన ఆరోగ్యం తల్లి దీవెనలు పొందుకోవాలని, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆరోగ్యమాత చర్చిలో తిరుణాల గోడపత్రాలను మెత్రాసన కోశాధికారి రెవరెండ్ ఫాదర్ సంబటూరు సురేష్,కదిడ్రల్ విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ ఈరి మరియన్న, బిషప్ సెక్రటరీ రెవ ఫాదర్, లూర్దు,ఫాదర్ శౌరి, డాన్ బోస్కో రేక్టర్ రెవ ఫాదర్ జార్జి,రెవ ఫాదర్ సుధాకర్ సహాయ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ పిల్లి మహేష్, ఆరోగ్యమాత మదర్ జనరల్ సుపీరియర్ సెల్వి రాయప్పన్, చర్చి పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎండి ప్రసాద్ మాట్లాడుతూ కడప అపోస్తులికా పాలన అధికారి మోస్ట్ రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి ఆదేశాల మేరకు ఆరోగ్యమాత ఉత్సవాలు ఆగస్టు నెల 29వ తేదీ నుండి నవదిన పూజ ప్రార్థనలతో ప్రారంభం కానున్నాయన్నారు. 29వ తేదీ పతాక ఆవిష్కరణకు, ముఖ్య అతిథులుగా కర్నూలు మెత్రాణులు మోస్ట్ రెవ డాక్టర్ బిషప్ గోరంట్ల జ్వనేష్, సెప్టెంబర్ 8న కడప అపోస్తులికా పాలన అధికారి మోస్ట్ రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి పాల్గొంటారు.. ఆగస్టు 30వ తేదీ నుండి, సెప్టెంబర్ ఆరో తేదీ వరకు దివ్యబలి పూజను సమర్పిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యమత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వి రాయపన్, చర్చి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, రాజన్, సభ్యులు, రాజేంద్ర కుమార్, రాజ్ కుమార్, ఏంజెలినా, శ్యామలమ్మ, హరి ప్రసాద్, మెథ్యు అశోక్,విక్టర్, జయరాజు, యూత్ కమిటీ సభ్యులు విన్సెంట్ ది పాల్ సంఘం, మరియదళం సంఘం, మౌలిక సంఘం సభ్యులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటి, ఒంటిమిట్ట, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, సంబేపల్లి, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444